Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

శనివారం, 02మే 2026 పేజీలు 4:

## విలేకరి రాజకుమార్ మృతిపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



ప్రజాతీర్పు, మానకొండూరు.

తిమ్మాపూర్ మండల ఈనాడు విలేఖరి బొజ్జ రాజకుమార్ (32) ఆకస్మిక మృతిపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన రాజకుమార్ చాలాకాలంగా ఈనాడు విలేకరిగా పనిచేస్తూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల మన్ననలు పొందారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంబంధాలు విస్తృతంగా కలిగి ఉన్న రాజ్ కుమార్ మానేరు డ్యామ్ లోని ఓ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. వృత్తిపరంగా జర్నలిజంలో ఎంతో రాణించాల్సిన రాజ్ కుమార్ అర్థంతరంగ తనువు చాలించడం విషాదకరమని డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. రాజ్ కుమార్ మృతి పై సంతాపం ప్రకటిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## చికాగో వీరుల పోరాట స్ఫూర్తితోనే శ్రమజీవులకు స్వేచ్ఛ

ప్రజాతీర్పు, వేములవాడ మే 01 :

వేములవాడ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఎర్రజెండాను ఆవిష్కరించి, శ్రమజీవులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చికాగో పోరాట స్ఫూర్తిని గుర్తుచేస్తూ.. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు ప్రసంగిస్తూ, మే డే చరిత్రను, దాని వెనుక ఉన్న త్యాగాలను సవివరంగా గుర్తుచేశారు. "మే 1 అంటే కేవలం ఒక సెలవు దినం కాదు, అది శ్రమజీవుల పోరాటాల చరిత్ర. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో '8 గంటల పని దినం' కోసం వేలాది మంది కార్మికులు చేసిన సమ్మె ప్రపంచ చరిత్రను మలుపు తిప్పింది. హేమార్కెట్ మారణకాండలో అనేకమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి ఆనాటి పోరాటం, వారి త్యాగాల వల్లే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని, పని భద్రత, కనీస వేతనాలు వంటి హక్కులను పొందగలుగుతున్నారు. చికాగో కార్మికుల ఆ స్ఫూర్తిని మనం ఎప్పటికీ



మరువకూడదు," అని ఆయన ఉద్ఘాటించారు. చైర్మన్ తన ప్రసంగంలో దేశాభివృద్ధిలో కార్మికుల పాత్రను కొనియాడారు. "దేశం అభివృద్ధి చెందుతోందంటే, పట్టణాలు, నగరాలు శుభ్రంగా, సుందరంగా ఉన్నాయంటే దానికి కారణం కార్మికుల కష్టం, వారి చెమటే. సమాజ నిర్మాణానికి కార్మికులే వెన్నెముకగా నిలుస్తున్నారు. వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత," అని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, వారి హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మే డే స్ఫూర్తిని కొనసాగిస్తూ, కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని చైర్మన్ పిలుపునిచ్చారు. చట్టబద్ధమైన పోరాటాల ద్వారానే తమ హక్కులను మరింత బలోపేతం చేసుకోవాలని, అలాగే సమాజ అభివృద్ధిలో కూడా చురుకైన భాగస్వాములు కావాలని కోరారు.

కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, మున్సిపల్ యంత్రాంగం మరియు తాను స్వయంగా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, సిఐటియు నాయకులు, వివిధ మున్సిపల్ విభాగాల కార్మికులు మరియు శ్రమజీవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మెట్‌పల్లి క్రీడా ప్రాంగణాల గందరగోళం




**- మున్సిపల్ కమిషనర్ సమాధానాలపై అనుమానాలు**

ప్రజాతీర్పు, మెట్ పల్లి మే 01:

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపాలిటీలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పేరుతో విడుదలైన ప్రభుత్వ నిధుల వినియోగంపై అనుమానాలు మరింతగా ముదురుతున్నాయి. ఇప్పటికే ఈ అంశంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించినా, మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన వివరణ వివాదాస్పదంగా మారింది.

**ఎక్కడ ఏర్పాటు చేశారో చెప్పకుండా తప్పుదోవ...?**

ప్రైవేట్ విద్యాసంస్థల ప్రాంగణాల్లో క్రీడా వేదికలు ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ అంగీకరించినా, అవి ఏ స్కూల్స్‌లో ఏర్పాటు చేశారన్న కీలక సమాచారం మాత్రం వెల్లడించలేదు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు స్పష్టత లేకుండా ఇచ్చిన సమాధానాలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయి. "ఏమి చేశాం" అన్న వివరాలు చెప్పినా, "ఎక్కడ చేశాం" అన్న విషయాన్ని దాచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**రూ.22.12 లక్షల వినియోగంపై సందేహాలు**

తెలంగాణ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల కోసం విడుదల చేసిన రూ. 22. 12 లక్షల నిధులు నిజంగా పనులకు వినియోగించారా లేదా అన్నది స్పష్టత లేకుండా ఉంది. కేవలం కాగితాలపైనే పనులు పూర్తి చేసినట్లు చూపించి బిల్లులు క్లియర్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫీల్డ్ స్థాయిలో పరిశీలన చేస్తే అసలు వాస్తవాలు బయటపడే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

**నిబంధనల ఉల్లంఘనపై చర్యలేమిటి?**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ పర ప్రదేశాల్లోనే క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి. కానీ ప్రైవేట్ స్కూల్స్‌లో ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? లేక వ్యవహారాన్ని ఇలానే వదిలేస్తారా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

**జిల్లా కలెక్టర్ దర్యాప్తు కీలకం**

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయి దర్యాప్తు జరిపితే నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఏఏ ప్రాంగణాల్లో పనులు జరిగాయో, నిధులు ఎలా వినియోగించారో పబ్లిక్‌కు వెల్లడించాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రజా నిధుల దుర్వినియోగంపై అనుమానాలు మరింత బలపడే పరిస్థితి కనిపిస్తోంది

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలి

**'మే' డే వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

ప్రజాతీర్పు, జగిత్యాల

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ఆర్టీసీ కార్మికులు స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అనేక అవస్థలు పడ్డారని, కార్మికులు సమ్మె చేస్తే డిస్మిస్ చేస్తానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లాలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన మే డే వేడుకల్లో మంత్రి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల



సింగరేణి కార్మికుల పోరాట ప్రతిమ మరువలేనిదని మంత్రి అన్నారు. నాడు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం కనీసం చర్చలకు ఆహ్వానించలేదని మంత్రి అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసి కార్మికులు సమ్మె చేస్తే కేవలం మూడు రోజుల్లోనే కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి సూచనలతో ఐదుగురు మంత్రులు 24 సంఘాల ప్రతినిధులతో చర్చించి సమ్మెకు ముగింపు పలికామని మంత్రి తెలిపారు. కార్మికుల న్యాయమైన పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ఆర్ టి సి కార్మి కుల సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్ తోపాటు ఆర్టీసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

### శ్రీ సూర్య దేవాలయం లో వైశాఖ మాసం పౌర్ణమి కుర్మ జయంతిసందర్భంగా

# ప్రత్యేక కుంకుమ పూజలు

**--అమ్మ వారికి ముడుపు సమర్పణ**



ప్రజాతీర్పు, జగిత్యాల

సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2026 మే 01 వైశాఖ మాసం శుక్ల పక్షం శుక్రవారం కుర్మ జయంతి పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని సూర్య దేవాలయం లో పట్టణములోని మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించారు తదుపరి భక్తులు అమ్మ వారికి ముడుపులు కట్టారు.ఈ కార్యక్రమంలలో భాగంగా కూర్మ జయంతి సందర్భంగా స్వామి వారికి భక్తుల స్వహాస్తాలతో పంచామృతాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీహరి కుర్మ జయంతి విశిష్టత ను భక్తులకు వివరిస్తూఈ రోజు అనగా 2026 మే 01 శుక్రవారం రోజున శ్రీ మహా విష్ణువు యొక్క అవతారం మే ఈ కుర్మ జయంతి దేవతలు రాక్షసులు అమృతం కోసం సముద్రాన్ని మధించేందుకు సిద్దమయ్యారు. ఆ ప్రయత్నంలో మందర పర్వతాన్ని కవ్వంగాను, నాగ దేవత వాసుకిని కవ్వపు త్రాడుగాను చేసుకున్నారు. ఓ శు భ మూహూర్తంలో సముద్ర మధనాన్ని ఆరంబించారు. కవ్వపు త్రాడును దేవతలు ఒక వైపున, మరోవైపు రాక్షసులు పట్టుకున్నారు. అలా చిలుకు తుంటే మందర పర్వతం సముద్రంలోకి జారిపోతున్నది.దానితో భయపడిన దేవతలు శ్రీ మహావిష్ణువును ప్రార్తించారు.అప్పుడు విష్ణువు తాబేలు రూపాన్ని ధరించాడు.కూర్మరూపములో మందరగిరిని పైకెత్తి తన వీపు మీద మోసి సముద్ర మధనానికి ఆటంకం లేకుండా రక్షించాడు స్వామి.అప్పటి నుండి శ్రీ లక్ష్మి నాథుడు కూర్మ రూపములోను పూజ లందుకుంటున్నాడు.కూర్మావతారం భక్తుల పాలిట అభయావతారం. శ్రీ మహావిష్ణవు ను కూర్మావతారంలో ఆరాధించే ఆచారం ఉంది. కావున మన సూర్య ధన్వంతరి దేవాలయము నందు కూర్మ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కూర్మ జయంతి సంధర్భంగా స్వామి వారిని అందరికి సకల శుభాలు కలగాలని వేడుకొందాం అని అన్నారు తదుపరి విచ్చేసినటు వంటి భక్తులచే వారి స్వహస్తాలతో పంచామృతాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కార్య దర్షి భారతాల

## వైభవంగా దుంపేట లక్ష్మి నరసింహ స్వామి జాతర



ప్రజాతీర్పు, కథలాపూర్ మే1

మండలంలోని దుంపేట గ్రామంలో శు క్రవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో,పౌర్ణమి సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఆలయం స్వయంభు క్షేత్రంగా ప్రసిద్ధి ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.జాతరలో భాగంగా జరిగిన మహా అన్నప్రసాద స్వీకరించరు. తెల్లవారుజామున శనివారం స్వామివారిని రతం ద్వారా ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ స్వామివారికి మంగళ హారతులు ఇస్తూ మొక్కలు చెల్లించుకుంటారు. జాతర ఉత్సవంలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం వారిని సాల్వతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామం విడిసి సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాతీర్పు, రాయికల్, మే 1

మండలంలోని కట్కాపూర్ గ్రామంలో శుక్రవారం జగిత్యాల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను పడాల తిరుపతి -- పూర్ణిమ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పడాల తిరుపతి, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మంచి టీం ప్లానింగ్, క్రమశిక్షణ, సత్సంకల్పాలకు క్రీడలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కట్కాపూర్ క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజమౌళి, సుధాకర్, రంజిత్, రాజు, తిరుపతి, మల్లేష్, మహేష్, అంజి, గంగాధర్, అనిల్, నర్సయ్యతో పాటు యువజన సభ్యులు పాల్గొన్నారు.

## 5న జాబ్ మేళా

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



ప్రజాతీర్పు, కరీంనగర్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శుక్రవారం కలెక్టర్ తన కార్యాలయంలో టాస్క్, ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రియల్, స్పోర్ట్స్ శాఖల అధికారుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తు న్నామని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి మంచి ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి తిరుపతిరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు..

**వివేకానంద హై స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ శ్రీహరి, వేణుగోపాల్**



ప్రజాతీర్పు, మెట్ పల్లి

విద్యార్థులు కష్టంతో పాటు ఇష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విద్యార్థులను చదువుల విషయంలో పాఠశాలల యాజమాన్యాలు కష్టపెడుతున్నాయని ఎప్పటికీ అనుకోకూడదు అని వివేకానంద హై స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ లు శ్రీహరి, వేణుగోపాల్ లు అన్నారు. గత మూడు రోజుల క్రితం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వివేకానంద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగా శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు వందకు వందశాతం మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని ఈ విజయం పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు గర్వించదగ్గ విషయమని విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Bhavani Publication Trust https://prajatheerpudaily.com
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
శనివారం, 02 మే, 2026

# జమ్మికుంట లో ఘనంగా మేడే సంబరాలు



**కార్మికుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.**

ప్రజాతీర్పు, జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలో హమాలీ దాడ్వాయి ఆర్తి సంఘం తోపాటు పలు సంఘాల నాయకులు మేడే సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా నుండి మోత్కులగూడెం చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ కొల్లూరి స్వప్న సదానందం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం 2014 నుండి కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పోరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి సులభతర వ్యాపార పేరున ఈజీ ఆఫ్ డూయింగ్ పేరుతో అంబానీ అదానివండి పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకు దేశ సంపదను డ్యూటీ చేసి దోచి పెట్టేందుకు కార్మిక శ్రమను దోచుకోవడానికి ఉండకుండా చట్టాలను రద్దుచేసి లేబర్ కోట్ల అమలులోకి తీసుకువచ్చింది అన్నారు. 1986 మే లో చికాగో కార్మిక వర్గం 8 గంటల పని దినం కావాలని డిమాండ్ చేస్తూ హే మార్కెట్లో కార్మికుల ప్రదర్శన నిర్వహిస్తుండగా ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండా ఆ కార్మికులపై కాల్పులు జరిపిన అప్పటి ప్రభుత్వం ఏడుగురు కార్మికులను పొట్టన పెట్టుకుందని వారి రక్తపు మడుగుల నుండి ముంచి ఎత్తిన జెండానే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు హక్కులను గురించి తెలుసుకోవాలని కార్మికులను నష్టం చేసే విధంగా ప్రయత్నిస్తే ఏ ప్రభుత్వానికైనా తిప్పలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, కొప్పుల శంకర్, రమేష్ ,యాదవ్ ఓదెలు

# ముస్తాబాద్‌లో ఘనంగా మే డే వేడుకలు నిర్వహణ

ప్రజాతీర్పు, ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు, సఫాయి కార్మికులు,విద్యుత్ కార్మికులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి సెస్ ఆఫీస్ వద్దకు ర్యాలీగా చేరుకుని కార్మికులు జెండాలు ఎగురవేసి, కార్మిక హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. మరియు మండలంలోని పలు గ్రామాలు పోతుగల్, మద్దికుంట, చిప్పలపల్లి, గూడెం, కొండాపూర్, బదనకల్ గ్రామాలలో కూడా జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వాలు కార్మిక సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని




కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యుడు జెల్ల బిక్షపతి, సిఐటి విద్యుత్ మండల అధ్యక్షుడు లచ్చిగారి కిషన్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు, సఫాయి కార్మికులు, విద్యుత్ కార్మికులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ వేడుకలు కార్మికుల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా వారి సమస్యలను పరిష్కరించడానికి ఒక వేదికగా నిలిచాయి

# ఇందుర్తి లో ఘనంగా మే డే వేడుకలు

ప్రజాతీర్పు, చిగురుమామిడి

ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులు,చట్టాలను కాపాడేది ఒక్క ఎర్ర జెండాయేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి అందే స్వామి అన్నారు.141వ మే డే సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎర్ర జెండాను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే స్వామి ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులకు పని గంటల వేలల్లో మార్పుల కోసం, హక్కుల కోసం,సమ్మె హక్కు కోసం అమెరికా లోని చికాగో నగరంలో 1886 లో లక్షలాది మంది కార్మికులు సమ్మె చేసి,అనేక మంది ప్రాణతర్పణంతో మే డే ఆరంభం అయిందని,ఆ స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు మేడే జరుపుకుంటున్నారని,నాటి నుండి నేటి వరకు ప్రపంచ దేశాలతో శ్రమను నమ్ముకొని జీవిస్తున్న అన్ని వర్గాల వారు జరుపుకునే ఏకైక పండగ మే డే అని,పోరాడి సాధించుకున్న హక్కుల ద్వారా నాడు కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయని,వారి పోరాటస్ఫూర్తితోనే దేశంలో కార్మికులు,కార్మిక సంఘాలు, సీపీఐ కార్మికవర్గ శ్రేయస్సు కోసం నిరంతం పోరాటాలు నిర్వహిస్తున్నాయని,నేటికీ కార్మికుల హక్కులు, వేతనాలు పెంచాలని,వారి చట్టాలను రక్షించుకోవడం కోసం ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తున్నదని,బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని అనేక చట్టాలను మార్చాలని తీవ్ర ప్రయత్నం చేస్తుందని, ప్రధానంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు వారి హక్కులకు భంగం కలిగిస్తుందని వాటన్నిటినీ కాపాడుకోవడం కోసం రానున్న రోజుల్లో కార్మికులంతా ఏకమై బిజెపి ప్రభుత్వ పాలనపై ఉద్యమిస్తూ పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక లోకానికి అందే స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ చిన్న స్వామి,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఇందుర్తి గ్రామ ఉప సర్పంచ్ చింతపుల అనిల్ ఇందుర్తి గ్రామ శాఖ కార్యదర్శి మహమ్మద్ ఉస్మాన్ పాషా రవీందర్

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



ప్రజాతీర్పు, మల్లాపూర్ 01:

మండలంలోనికొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు ను ఉప సర్పంచ్ బద్దం హరీష్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలేటి మహేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం సరిత కమలాకర్ రెడ్డి అద్వైరంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి లో ఉపాధి హామీ పథకం కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి రాజేందర్, బెజ్జరపు సంతోష్, అందే గంగారాం, కాటి పెల్లి ప్రవళిక రాజేందర్, పొలస లక్ష్మి బ్రహ్మయ్య, సుతారి శారద, జవిడి భూమేష్, బద్దం మహిపాల్, బెజ్జరపు రవి, వెల్మల మధు,నేరేళ్ల మారుతి,బద్దం చందు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ప్రజాతీర్పు, మల్లాపూర్ 02:

మండలంలోనివేంపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ రోద్ద హారిక రాజు ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మే డే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని వేంపల్లి అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రజల దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్,మాజీ జెడ్పిటిసి నానం రాజిరెడ్డి, నాయకులు మిట్టపల్లి దివాకర్ రెడ్డి, మీనుగు చందు శంకర్, శేఖర్,న్యామాతాబాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మే డే వేడుకలు



ప్రజాతీర్పు, మల్లాపూర్ 03:

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మే డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మాట్లాడుతూ.. చదువు ను ఇష్టం తో చదివి భవిష్యత్ లో మంచి ఉద్యోగం లు సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పూండ్ర లక్ష్మా రెడ్డి,వార్డు సభ్యులు మహమ్మద్ షబ్బీర్,ఎనుగంటి నరేష్,మాజీ ఎంపీటీసీ మరిపెల్లి మల్లయ్య,సిరిపురం రవీందర్, కోటగిరి ఆనంద్ గౌడ్,మాట్ల సోమయ్య గొట్టిపడుత రమేష్ గౌడ్,ఊరెడి రవి,శంబు చిన్న అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాతీర్పు, మల్లాపూర్ 03:

మండల కేంద్రానికి చెందిన పెద్దిరెడ్డి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని అన్నారు. బాధిత కుటుంబాలకు అండదండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు డీలర్ మల్లయ్య బండి, లింగాస్వామి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, ప్రేమ్ తదితరులు ఉన్నారు

Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
శనివారం, 02 మే, 2026

# శుభకార్యాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరు







ప్రజాతీర్పు, మానకొండూరు.

సిరిసిల్ల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పెరుంబుదూర్ వినోద్ - మాధవీలత దంపతుల కుమార్తె రష్మీ వివాహానికి మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సి సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. శుక్రవారం కరీంనగర్లోని సత్యరత్నం గార్డెన్లో జరిగిన ఈ వివాహానికి హాజరై యువతను వధూవరులను ఆశీర్వదించారు.

**సీతారాంపూర్ లో...**

కరీంనగర్ మండలం సీతారాంపూర్ కాలనీలోని ఈ.ఎన్ గార్డెన్స్ లో గట్టు దుద్దెనపల్లి మాజీ సర్పంచ్ పెంచాల వసంత - రాజయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**అలాగే**

సీతారాంపూర్ఎలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన ముదిగంటి మంజుల - జీవన్ రెడ్డి కూతురు వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**పొత్తూరు లో...**

ఇల్లంతకుంట పొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

**గాలిపెల్లిలో...**

ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలోని సామ ఏ.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జంగపల్లి గ్రామానికి చెందిన తాడూరి లలిత- ధర్మారెడ్డి కుమారుని వివాహానికి మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.

**చిక్కుడు వానిపల్లిలో...**

ఇల్లంతకుంట మండలం చిక్కుడువానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే

ప్రజాతీర్పు, మానకొండూరు.

10వ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మానకొండూర్ మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులకు మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ అభినందించారు. తనను కలవడానికి శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్ కు విచ్చేసిన సదరు విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు జ్యోతిబా పూలే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా కొనసాగుతున్న తనిఖీలు

ప్రజాతీర్పు, కరీంనగర్

కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. నగరంలోని గోదాములు, అనుమానాస్పద ప్రాంతాలు మరియు గూడ్స్ ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వద్ద పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా మాదక ద్రవ్యాల (ఐతీబస్త్రం) అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ తనిఖీల్లో ౧+ూా (తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్) సిబ్బంది కూడా పాల్గొంటున్నారు. సరిహద్దు ప్రాంతాలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల వివరాలను సేకరించి, వారి నేపథ్యాన్ని ఆరా తీస్తున్నారు. గూడ్స్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయాల్లో పార్సిళ్లను మరియు గోదాముల్లో నిల్వ ఉంచిన సరుకులను అధికారులు తనిఖీ చేస్తున్నారు.సమాజానికి చేటు చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని మరియు అక్రమ కార్యకలాపాలను ఏమాత్రం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు

